

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 30, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :37 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



### తెలంగాణ పదో తరగతి
## ఫలితాల విడుదల

హైదరాబాద్,
తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధిం చగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత =జుూఖుూూ అని టైప్ చేసి హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు.

### మే 4న ఐదు రాష్ట్రాల్లో
# గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం



- పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు
- ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు
- ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటు న్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటు న్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించను ఒదని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హోర్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు.


వార్త 2లో



## ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు.

2



2

## ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది.

### టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం
# హాస్యాస్పదం: కోమటిరెడ్డి



టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు.

వార్త 2లో

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా
# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే



- ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారు
- దేశం మొత్తం ఆయనవైపు చూస్తోంది
- బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోంది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

వార్త 2లో



2

## హయత్‌నగర్‌లో ఉద్రిక్తత... అక్రమ కట్టడాలు కూల్చివేత



2

## మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

### గత ప్రభుత్వంలో తప్పులు
# జరగలేదని అనడం లేదు: కెటిఆర్



హైదరాబాద్:

దెబ్బమీద దెబ్బ తగిలితే పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం రావడం సహజమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుల గురించి సిఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌లు, డైలాగ్‌లు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే 'రైతు భరోసా'ను వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు.

# మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం

### పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు

### ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు

### ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

హార్దోయీ:న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్దోయీలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను' అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు.



## ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు. లాభాపేక్ష రహితంగా ఉంటామంటూ సంస్థ ఏర్పాటైన తొలినాళ్లల్లో తనకు ఇచ్చిన మాటను తప్పారని ఆరోపించారు. సంస్థ ప్రస్తుతం ధనార్జనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు.లాభాలే లక్ష్యంగా ఏఐ సంస్థలు ఉండకూడదనే ఉద్దేశంతోనే తాను ఓపెన్ ఏఐ ఏర్పాటుకు సహకరించానని మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ విషయంలో గూగుల్‌కు పోటీగా ఒక లాభాపేక్ష రహిత సంస్థ ఉండాలని భావించి తాను శామ్ ఆల్ట్‌మన్‌తో (ఓపెన్ ఏఐ ప్రస్తుత సీఈఓ) చేతులు కలిపానని అన్నారు.'కావాలనుకుంటే నేనే ఒక కార్పొరెట్ ఏఐ సంస్థను ఏర్పాటు చేసి ఉండే వాడిని. కానీ నేను అలా చేయదలుచుకోలేదు. వాస్తవానికి చిన్న స్థాయిలో ఫర్–ప్రాఫిట్ సంస్థ ఏర్పాటుకు వ్యతిరేకమేమీ కాదు. కానీ తోక కుక్కను ఊపే స్థాయిలో పరిస్థితి దిగజారకూడదు. లాభాపేక్ష ఉన్న సంస్థగా ఓపెన్ ఏఐ మారడమంటే నా పెట్టుబడులను తప్పుదారి పట్టించినట్టే. టర్మినేటర్ సినిమాల్లోలా ఏఐ వల్ల మానవాళి భవిష్యత్తు చీకటి కాకూడదు. ఆశాజనక మార్గంలో మనం ముందుకు వెళ్లాలి' అని మస్క్ చెప్పుకొచ్చారు.ఏఐ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని మస్క్ అన్నారు. మరికొన్నేళ్లల్లో మానవ మేధను కృత్రిమే మేధ అధిగమిస్తుందని కూడా చెప్పారు. ఏఐ విషయంలో తాను ఆందోళనతో ఉన్నానని, ఈ భయాలు తనకు ఎప్పటి నుంచో ఉన్నాయని తెలిపారు. 2015లో గూగుల్ వ్యవస్థాపకులు లారీ పేజ్‌తో ఒక చర్చా కార్యక్రమంలో మస్క్ పాల్గొన్నారు. ఏఐ భవితవ్యంపై పేజ్ అభిప్రాయాలతో మస్క్ చర్చ సందర్భంగా విభేదించారు. ఏఐతో మానవాళి అంతమైపోతుందని కూడా హెచ్చరించారు. అయితే మస్క్ వాదనలను పేజ్ కొట్టిపారేశారు. కృత్రిమ మేధపై మస్క్ అనవసర అనుమానాలు పెంచుకున్నారని అభిప్రాయపడ్డారు. అయితే, 2015 నాటి చర్చే తనకు లాభాపేక్ష రహిత ఏఐ సంస్థను నెలకొల్పాలన్న ఆలోచనను కలిగించిందని కూడా మస్క్ తాజాగా కోర్టు విచారణలో చెప్పారు.మస్క్, శామ్ ఆల్ట్‌మన్, మరికొందరు కలిసి 2015లో ఓపెన్ ఏఐని లాభాపేక్ష రహిత సంస్థగా ఏర్పాటు చేశారు. అయితే, 2018లో మస్క్ సంస్థ బోర్డు నుంచి తప్పుకున్నారు. ఆ తరువాత ఏఐపై పరిశోధన కోసం పెట్టుబడులను ఆకర్షించేందుకు ఓపెన్ ఏఐ 2019లో ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. ఇందులోని పెట్టుబడులపై వచ్చే లాభాలపై పరిమితి విధించింది. పరిమితికి మించిన లాభాలన్నీ లాభాపేక్ష రహిత మాతృసంస్థకు చెందుతాయని పేర్కొంది. అయితే, ఈ మార్పులపై సందేహాలను వ్యక్తం చేస్తూ మస్క్ కోర్టుకెక్కారు.

## ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది. ఒపెక్ నుంచి బయటకు రావాలనే యూఏఈ నిర్ణయం వల్ల చమురు ఉత్పత్తుల్లో, ధరల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. యూఏఈ నిర్ణయం వల్ల భారతదేశం బాగా లాభపడబోతున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు.భారతదేశం ముడి చమురు కోసం పూర్తిగా దిగుమతుల పైనే ఆధారపడుతుంది. ఇంధన భద్రత, చమురు ధరలను నియంత్రించడం కోసం ఉత్పత్తిని పెంచాలని చాలా కాలంగా ఒపెక్ దేశాలను భారత్ కోరుతోంది. అయితే సౌదీ నేతృత్వంలోని ఒపెక్ అందుకు సానుకూలంగా స్పందించడం లేదు. అయితే ఒపెక్ నుంచి స్వేచ్ఛ లభించడంతో యూఏఈ ఇకపై చమురును భారీగా ఉత్పత్తి చేయగలుగుతుంది . ప్రస్తుతం భారత ముడి చమురు అవసరాల్లో దాదాపు పది శాతం యూఏఈ నుంచి దిగుమతి అవుతున్నాయి. ఒపెక్ నియంత్రణ లేకపోడంతో భవిష్యత్తులో యూఏఈ నుంచి భారత్‌కు దిగుమతులు భారీగా పెరగవచ్చు. దీని వల్ల చమురు ధరలు తగ్గుతాయి. సరఫరా మెరుగుపడుతుంది. గల్ఫ్ దేశాలన్నింటిలోనూ యూఏఈతోనే భారత్‌కు స్నేహబంధం ఎక్కువ. భారత్‌లో యూఏఈ భారీగా పెట్టుబడులు కూడా పెట్టింది. కాబట్టి యూఏఈ నుంచి చమురు దిగుమతులు భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశాలు కనబడుతు న్నాయి.ఒపెక్ నుంచి యూఏఈ వైదొలగడం వల్ల పడే ప్రభావం ప్రస్తుతానికి పెద్దగా ఉండదు . హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత పూర్తి స్పష్టత వస్తుంది. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత ప్రపంచ సరఫరాలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. ఒపెక్ నియంత్రణ లేకపోవడం వల్ల యూఏఈ భారీగా చమురు ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చమురు ధరలు భారీగా దిగి వచ్చే అవకాశం ఉంటుంది.

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

### ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారు

### దేశం మొత్తం ఆయనవైపు చూస్తోంది

### బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోంది

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయం

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## పశ్చిమబెంగాల్ ఎన్నికలు.. ఒంటిగంట వరకూ పోలింగ్ శాతం ఎంతంటే..





కోల్‌కతా న్యూస్‌వార్ ప్రతినిధి

: బుధవారం పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో రెండో దశ పోలింగ్ జరుగుతోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు భారీ స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో మధ్యాహ్నం ఒంటి గంటకే 61.11 శాతం పోలింగ్ నమోదైంది. హావ్‌డా ఉత్తర్‌లో 63.16 శాతం ఓటింగ్ రికార్డయింది. బారక్‌పుర్‌లో 61 శాతం మందికిపైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డైమండ్ హార్బర్, భవానీపుర్, సందేశ్‌ఖాలీ, దమ్‌దమ్‌లోనూ 50 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

## టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం హాస్యాస్పదం: కోమటిరెడ్డి

యాదాద్రి, న్యూస్‌వార్ ప్రతినిధి

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు.

### మంత్రి పదవిపై ...

మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



## మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పలేదని.. తాను అడగలేదని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం.



ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు.అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజకవర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

## హయత్ నగర్ లో ఉద్రిక్తత... అక్రమ కట్టడాలు కూల్చివేత

హైదరాబాద్:

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కుంట్లూరులో ప్రజయ్ గుల్మహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. ప్రజయ్ గుల్మహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేశారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు అక్కడికి చేరుకొని అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా గ్రేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు అడ్డుకున్నారు. ఎలాగైనా కూల్చి వేస్తామంటూ హైడ్రా అధికారులు భీష్మించుకొని కూర్చోవడంతో రెండు గంటల పాటు హై డ్రామా చోటుచేసుకుంది. పోలీసులు భారీగా చేరుకొని కాలనీ వాసులను బయటకు పంపించారు. వెంటనే హైడ్రా సిబ్బంది బుల్డోజర్లతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు.



న్యూస్ వార్ వార్తా పత్రిక

# గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

దేశానికి ఎపి డేటా గేట్‌వేగా నిలుస్తుంది

గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్

2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి

ఎంఓయూలతోనే కాదు..

వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం

గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు







**విశాఖపట్నం,**

గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సంపాదకీయం...

# రగులుతున్న రాజకీయ హింసాగ్ని

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై ఆదివారంనాడు జరిగిన హత్యాయత్నంపై ప్రపంచమంతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఈ హత్యాయత్నానికి దారి తీసిన కారణాలపై చర్చ తీవ్రంగా జరుగుతోంది. అమెరికాలో రాజకీయ హింస అనేది కొత్తేమీ కాదు. ఆ దేశచరిత్రలో తుపాకీ సంస్కృతి ఒక భాగమై పోయింది. రిపబ్లికన్ అధినేత అబ్రహం లింకన్ 1865లో హత్యకు గురికాగా, అప్పటి నుంచి 1963లో జాన్ ఎఫ్. కెన్నడీ వరకు అధికారంలో ఉన్న నలుగురు అధ్యక్షులు హత్యకు గురయ్యారు. 2007 కాంగ్రెసనల్ రీసెర్చి సర్వీస్ నివేదిక ప్రకారం ప్రభుత్వ అధినేతలుగా ఉన్న 45 మంది ప్రముఖుల్లో 10 మందిపై ప్రత్యక్ష దాడులు జరిగినట్టు తేలింది. ఇక హత్యాయత్న వైఫల్యాలు, బెదిరింపులు తదితర సంఘటనలు 30కి పైగా జరిగాయి. ఈ నేపథ్యంలో కూడా 2024లో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యా ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఈ సంఘటనను రిపబ్లికన్లు, డెమోక్రాట్లు తమ రాజకీయ ప్రయోజనాలకు అన్వయించుకుంటున్నారు.

ట్రంప్ మద్దతుదారులు, రిపబ్లికన్లు ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా విమర్శిస్తుండగా, ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రేరేపించడం, ద్వేషపూరిత హెచ్చరికలు ఇవే ట్రంప్‌పై దాడికి కారణమవుతున్నాయని డెమోక్రాట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ మాటలు యుద్ధనేరాలని, నరమేధాన్ని ప్రోత్సహిస్తున్నాయని చట్టసభ సభ్యులు ఆరోపిస్తున్నారు. ట్రంప్‌ను పదవినుంచి వెంటనే తొలగించాలని, 25వ రాజ్యాంగ సవరణను ఉపయోగించాలని గతంలో కూడా డెమోక్రాట్లు డిమాండ్ చేయడం గమనార్హం. మొత్తం మీద రానున్న నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ హత్యాయత్నం జరగడం రాజకీయంగా ఎవరికి లాభం? అన్న కోణంలో చర్చలు జరుగుతున్నాయి. కాల్పుల తరువాత ట్రంప్‌పై సానుభూతి పెరిగి రేటింగ్ లభిస్తుందని రిపబ్లికన్లు ఆశిస్తుండగా, ఇరాన్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న తీరు ఆయనకే నష్టం కలిగిస్తుందని, ప్రజాభిప్రాయాన్ని అర్థం చేసుకోకుండా ట్రంప్ మరోసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడమేమిటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. 1765 1783 మధ్య అమెరికా విప్లవ పోరాటంతో ప్రజాస్వామ్య దేశంగా అవతరించిన అమెరికా రక్తపాతంతో కూడిన అంతర్యుద్ధాన్ని చూసింది. బిజెపి ఎత్తుగడలకు 'ఆప్'సోపాలు 1960లో సామాజిక సంఘర్షణలు సంభవించాయి. సామాజిక న్యాయం, ప్రాంతీయ గుర్తింపు, భూమికోసం పోరాటాలు జరిగాయి. ఇవి ఆయా సమయాల్లోని వ్యవస్థాగత లోపాలపై నిరసనగా వచ్చాయి. ఇప్పుడు ఆందోళనలు, సంఘర్షణలు రాజకీయ ప్రేరేపితం, తీవ్రమైన ధ్రువీకరణలతో సోషల్ మీడియా ప్రభావంతో హింసాత్మక సంఘటనలుగా మారుతున్నాయి. ఇప్పుడు రాజకీయ లక్ష్యాలను సాధించడానికి హింసామార్గాన్ని అవలంబించడం సాధారణమవుతోంది. రిపబ్లికన్, డెమోక్రాట్ల మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. 2016 నుంచి రాజకీయ నాయకులపై దాడులు, బెదిరింపులు, ద్వేష ప్రసంగాల విద్వేషాలు పెచ్చరిల్లాయి. 2025 26 మధ్యకాలంలో ట్రంప్ అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య ఘర్షణలు, ట్రంప్ సన్నిహితుడు, కరడుకట్టిన జాతీయవాది చార్లీకిర్క్ (31) తుపాకీ కాల్పులకు బలయ్యాడు. 2020 నాటి అధ్యక్ష ఎన్నికల్లో క్యాపిటల్ హిల్ అటాక్ తర్వాత రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని హింసాత్మక దాడులు సాగించడం బాగా పెరిగింది. ప్రస్తుతం ఎటువంటి అధికారిక సంస్థలతో సంబంధం లేని వ్యక్తులు ఇంటర్నెట్ ద్వారా తీవ్రవాదులుగా మారి హింసకు పాల్పడుతున్నారు. గతంలో రాజకీయ మార్పుల కోసం హింసాత్మక సంఘటనలు జరిగినా, ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ విభజన, విద్వేషం కారణంగా దాడులు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం రాజకీయ హింసకే ఆందోళనకర స్థాయిలో మద్దతు ఉన్నట్టు బయటపడుతోంది. ప్రతి పదిమంది అమెరికన్ ఓటర్లలో ఆరుగురు కేవలం భిన్నమైన రాజకీయ అభిప్రాయాలు కలిగి ఉన్నారనే కారణంతో కొంతమందిని ద్వేషిస్తున్నారు. పార్టీ పరంగా చూస్తే డెమోక్రాట్లలో 51 శాతం మంది, రిపబ్లికన్లలో 39 శాతం మంది రాజకీయ హింసకే మద్దతు పలకడం గమనార్హం. తమ రాజకీయ ప్రయోజనాలను సాధించుకోవడానికి హింస తప్ప వేరే మార్గం లేదన్న అభిప్రాయాన్ని వీరు వెలిబుచ్చారు. ట్రంప్ రెండోసారి పదవీ కాలంలో చార్లీ కిర్క్ హత్య వంటి సంఘటనలు జరుగుతాయని డెమోక్రాట్లలో 53 శాతం అభిప్రాయపడుతున్నారు. సంక్షోభంలో మొక్కజొన్న రైతు రాజకీయ వాతావరణం ప్రశాంతంగా, నాగరిక నాయకత్వంలో ఉండాలని కోరుకునే అత్యధికుల్లో ఒక చిన్నవర్గం నుండి వస్తున్న హింసాత్మక ప్రతిస్పందన ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్‌కు తలొగ్గి అనవసరంగా ఇరాన్‌పై యుద్ధానికి కాలుదువ్విన అధ్యక్షుడు ట్రంప్‌పై ఆయన మద్దతుదారుల్లోనే ఆగ్రహం రగిలిస్తోంది. కొంతమంది రిపబ్లికన్లు, ఇండిపెండెట్లు ట్రంప్‌కు దూరమయ్యారు. ట్రంప్ తన యుద్ధోన్మాదం వదులుకుంటేనే వారు



తిరిగి ట్రంప్ గూటిలోకి చేరే అవకాశం ఉంటుంది. అలా జరిగితేనే తిరిగి అధ్యక్షునిగా ట్రంప్ అధికారం చేపట్టడానికి మార్గం సుగమం అవుతుంది. ట్రంప్ ఈ విషయంలో తన వైఖరి మార్చుకోకుంటే కాంగ్రెస్‌ను డెమోక్రాట్లు నియంత్రించ గలుగుతారు. రిపబ్లికన్లు నష్టపోతారు. రిపబ్లికన్లు ఈ అంచనాను నమ్మడం లేదు. డెమోక్రాటిక్ పార్టీ ట్రంప్‌పై ఇరాన్ యుద్ధ ముద్రవేసి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని, ఈ కారణంగానే హత్యాయత్నానికి యువ వామపక్ష కార్యకర్త ఉగ్రవాదిలా మారాడని రిపబ్లికన్లు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ప్రధాన స్రవంతి మీడియా కూడా ట్రంప్‌కు వ్యతిరేకంగానే ప్రచారం సాగిస్తోందని తప్పును పడుతున్నారు.

## ఎఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు

గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే

**విశాఖపట్నం,**

ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. మంగళవారం ఉదయం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. వన్ గిగా వాట్ సామర్థ్యంతో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో మెగా డేటా సెంటర్‌ను గూగుల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. డేటా సెంటర్‌కు తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలో మొత్తం 600 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అన్ని రకాల అనుమతులను సర్కార్ క్లియర్ చేసింది. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే మాట్లాడుతూ... గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు ఇవాళ చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు ఓ పునాదిరాయి లాంటిదన్నారు. ఏఐ యుగంలో విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఈ డేటా సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లోనూ ఈ డేటా సెంటర్ అత్యంత ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు. గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఇప్పుడు విశాఖ, ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని అన్నారు. ఇంటర్నేషనల్ సబ్ సీ గేట్ వేగా ఉన్న ముంబై, చెన్నైలతో పాటు విశాఖ కూడా కీలకంగా మారిందని వెల్లడించారు. కొత్త ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఇతర ప్రాంతాలతో విశాఖను అనుసంధానం చేస్తాయని బికాస్ కోలే తెలిపారు. సముద్ర గర్భ లైన్లతో సంప్రదాయ నౌకాయాన మార్గాలు ఇక డిజిటల్ ట్రేడ్ రూట్లుగా మారతాయన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ ట్రాలు ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎదుగుతున్న ఈ ప్రాంతానికి టెక్ ఫ్యూచర్‌ను అందించేలా ఈ డేటా సెంటర్ ఉంటుందని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగ భద్రత, ఇంధన భద్రత, నీటి వినియోగం లాంటి అంశాలతో స్థానిక భాగస్వామ్యంతో ముందుకు అడుగులు వేస్తామన్నారు. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలను గూగుల్ నిర్వహిస్తుందని తెలిపారు. 10 వేల మందికిపైగా మహిళలకు మైక్రో ఎంటర్‌ప్రైజ్‌గా మారేందుకు సహకారం అందిస్తుందని అన్నారు. న్యూ ట్రాన్స్ మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజి సిస్టమ్స్ లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయన్నారు. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా ఈ డేటా సెంటర్ నిర్మితం అవుతుందని బికాస్ కోలే వెల్లడించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గూగుల్ తో మారనున్న విశాఖ ముఖచిత్రం

**విశాఖపట్నం,**

: డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో ప్రయోజనాలు చూపిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం తర్లువాడలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రతినిధులు, కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ డేటా సెంటర్‌కు తర్లువాడ, రాంబిల్లి, అడవివరంలో 600 ఎకరాలను ఏపీ సర్కార్ కేటాయించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి లోకేశ్ మాట్లాడారు. విశాఖ అంటే గూగుల్ అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఒకలెక్క.. ఇక నుంచి మరో లెక్క అని చెప్పుకొచ్చారు. ఇవాల్టి నుంచి విశాఖ ముఖచిత్రం మారబోతోందని తెలిపారు. సరికొత్త చరిత్రకు ఇవాళ పునాదిగా మారిందని వెల్లడించారు. ఇకపై డేటా ఏఐ హబ్‌గా విశాఖపట్నం మారుతోందని వివరించారు. పెట్టుబడులతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందని ఉద్ఘాటించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లు ఏపీలో విధ్వంస పాలన చూశామని విమర్శించారు. గూగుల్ ప్రాజెక్టు తెచ్చిందెవరని గూగుల్‌ని అడిగితే చంద్రబాబు పేరే చెబుతోందని అన్నారు. వైసీపీ పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడ్డారని ఆరోపించారు. తమది గూగుల్.. వైసీపీది గొడ్డలి.. బోత్ ఆర్ నాట్ సేమ్ అని చెప్పుకొచ్చారు.

## ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ

14మంది మహిళల దుర్మరణం

**జకార్తాన్యూఢిల్లీ,**

ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు ప్రక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు బాబీ తెలిపారు.

## కాలువలకు మరమ్మత్తులు

తెలుగుగంగ ద్వారా కృష్ణాజలాలు నిలివివేత

**చిత్తూరు,**

తెలుగు గంగ ప్రాజెక్టు కింద చెన్నైకి సరఫరా చేస్తున్న కృష్ణా జలాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలోని కృష్ణానది నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని ఏపీ సరిహద్దు ప్రాంతమైన కండలేరులో నిల్వవుంచుతారు. అక్కడి నుండి తెలుగుగంగ కాలువ ద్వారా తిరువళ్లూరు జిల్లాలోని పూండి రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. ప్రస్తుతం కండలేరు–పూండి మధ్య తెలుగుగంగ ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం చేపట్టిన మరమ్మతుల కారణంగా కృష్ణాజలాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. మరమ్మతులు ఈ నెలాఖరుకు పూర్తిచేశాక మే 1వ తేదీ నుంచి యథావిధిగా కృష్ణాజలాలను సరఫరా చేయనున్నట్లు ఏపీ అధికారులు హామీ ఇచ్చినట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ తెలిపింది. ఇదిలాఉండగా, నగరవాసులదాహార్తిని తీరుస్తున్న పూండి, చెంబరంబాక్కం, పుళల్, షోళవరం, కన్నన్‌కోట, తేర్వైకండిగై రిజర్వాయర్లలో ప్రస్తుతం 7,966 మిలియన్ ఘనపుటడుగుల నీటిని నిల్వవుంచినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే రోజుకు నిల్వవుంచిన నీటిమమట్టం కంటే 36 మిలియన్ ఘనపుటడుగులు తక్కువని, ఈ వేసవి సీజన్‌లో తాగునీటి కొరత ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతన బకాయిలు

ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆరోపణ

**మెదక్,**

మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులకు గత 6 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం సరైనది కాదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. మంగళవారం చిలిపిచేడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనం ఇవ్వడం లేదని.. ఇచ్చే వేతనం కూడా 6 నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో కార్మికులను ఐక్యం చేసి పోరాటం చేస్తామని తెలిపారు. కార్మికుల పనిగంటలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారు తెలిపారు. 4 కొత్త లేబర్ చట్టాల అమలు కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే అవుతుందని అన్నారు. బ్రిటిష్ కాలం నుంచే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మికచట్టాలను తొలగించడం సిగ్గు చేటు అని విమర్శించారు. దేశం మొత్తం కరోనాతో అతలాకుతలమవుతున్న సమయంలో (2019, 2020)లో నాలుగు కొత్త లేబర్ చట్టాలను తీసుకురావడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో సంపన్నులు పెరిగారని.. నిరంతరం కష్టపడుతున్న కార్మికులు మాత్రం రోడ్డున పడే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. దేశవ్యాప్తంగా మే 1 నుంచి 7వ తేదీ వరకు మేడే వార్షికోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# నా బిడ్డ భవిష్యత్తుని కాపాడండి...

## మూడు సంవత్సరాల చదువు ఆగమైపోయింది.. మీ దిక్కున్న చోటు చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్న కేఎల్ఆర్ కాలేజ్ చైర్మన్ , ప్రిన్సిపాల్.

## విద్యార్థిని తల్లిదండ్రులు పి.రవీందర్ విమల.





గత నెల జనవరి మాసం రెండవ తేదీ ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొండికుంట అటవీ ప్రాంతం ప్రధాన రహదారి పై కేఎల్ఆర్ కాలేజ్ విద్యార్థులు బస్సులో కాలేజ్ కి వెళ్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు బస్సు బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కు తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థులు ఆహాకారాలు చేస్తున్న సమయంలో అటువైపు వెళ్తున్న ప్రయాణికులు, స్థానికులు కలిసి బస్సులో ఇరుక్కుపోయిన విద్యార్థిని విద్యార్థులను బయటకు తీసి 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇదే ప్రమాదంలో కుడి చేయి మొత్తంగా నుజ్జునుజై ఆర్తనాదాలు చేసిన మణుగూరు మేదరి బజారుకు చెందిన పేరుబోయిన స్వర్ణాంబిక డిప్లమా త్రిబుల్ ఈ విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో స్వర్గంబిక తల్లిదండ్రులైన పేరు బోయిన రవీందర్ విమలలు కలిసి కాలేజీ యాజమాన్యంతో తమ కూతురి పరిస్థితి గురించి నిలదీయడంతో,కాలేజీ చైర్మన్ నాగమణి, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి లు తామే మెరుగైన వైద్యం చేయిస్తామని, చదువు పట్ల కూడా తామే బాధ్యతగా వహిస్తామని నమ్మబలికించి ప్రస్తుతం రెండు నెలల నుండి వైద్యం చేయించకుండా వదిలేశారని, అదే విధంగా తమ కూతురు మూడు సంవత్సరాల చదువు, పరీక్షలు రాయించకుండా చేసిన చైర్మన్ ప్రిన్సిపాల్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బుధవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లోని టిడిపి కార్యాలయంలో పేరు బోయిన రవీందర్ విమల దంపతులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తమ గో డును వెల్లబుచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేఎల్ఆర్ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నా బిడ్డ భవిష్యత్తు ఆగమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదంలో కుడి చేయి పూర్తిగా విరిగిన మా కూతురుని చూస్తుంటే గుండె తరుక్కు పోతుందని కన్నీటి పర్యంతమ య్యారు.కాలేజ్ బస్సు ప్రమాదంలో నా కూతురు చేయి విరగడంతో ఎక్కడ మేము కేసు పెడతామో అని భయపడ్డా కాలేజీ చైర్మన్ నాగమణి మరియు ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డిలు నా బిడ్డకు మెరుగైన వైద్యం అలాగే, చదువు లో సహాయం చేస్తామని, పరీక్షలు రాయనిస్తామని చెప్పి హామీ ఇచ్చారని అన్నారు.అయితే రెండు నెలలుగా వైద్యం చేయించకుండా ఆపేసారని పేర్కొన్నారు.అదేవిధంగా ఎగ్జామ్స్ లో పరీక్షలు రాయినియ కుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నా కూతురు ఆరోగ్యంగానే ఉందని ఫేక్ సర్టిఫికెట్ సృష్టించి నా కూతురును ఎగ్జామ్ రాయకుండా చేశారని ఆగ్రహం వెలిబుచ్చారు. ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలుకు రక్షణ లేకుండా చేస్తున్న కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యంపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకొని మా కూతురు కి న్యాయం చేయాలని పేరు బోయిన రవీందర్ విమల విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికైన కొయ్యడ శేఖర్ గౌడ్



న్యూస్ వార్ చౌటుప్పల్ ప్రతినిధి :

మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల మున్సిపల్టీకి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశమై తమ ఫ్లోర్ లీడర్ గా కొయ్యడ శేఖర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కూసుకుంట ప్రభాకర్ రెడ్డి శేఖర్ గౌడ్ ను అభినందిస్తూ బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజా సమస్యలపై అనుక్షణం పోరాడుతూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన మర్రిగూడ మోడల్ స్కూల్,





మర్రిగూడ న్యూస్ వార్ ప్రతినిధి :

ఈరోజు విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో పిఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఈ విజయాన్ని సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థుల్లో ఇడం సంజయ్ కుమార్ -- 523 మార్కులు, బోయపల్లి మహేశ్వరి -- 523 మార్కులు, నడుంపల్లి కావ్య -- 517 మార్కులు, రమావత్ చాతుర్య -- 515 మార్కులు సాధించారు. విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ, ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలకు ప్రతిబింబంగా నిలిచాయని ఆయన తెలిపారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... డా,, తుకారాం. రాథోడ్,

నర్సింగ్ వృత్తిపవిత్రమైంది. బాధ్యతతోనిర్వర్తించాలి.డా,,తుకారాం రాథోడ్ డిఎం అండ్ హెచ్వో భద్రాద్రికొత్తగూడెంజిల్లాభద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థినులకు ఫేర్వెల్ ఫంక్షన్ మరియు ఏడో వ సెమిస్టర్ విద్యార్థులకు 'థ్యాంక్స్ గివింగ్'కార్యక్రమంనిర్వహించినారు.ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా,,తుకారాం.రాథోడ్, పాల్గొని మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని,అంకిత భావం,బాధ్యతతో నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్లో ఎంపికైన యాభై నాలుగు మంది విద్యార్థులనుఆయనఅభినందించినారు.ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాలకరస్పాండెంట్ డా,,ఎస్.ఎల్.కాంతారావుమాట్లాతూ బిఎస్సీ (నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి,యాభై నాలుగు మందివిద్యార్థులకుఉద్యోగఅవకాశాలు కల్పించామని,కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు పదమూడు మందివిద్యార్థులుఉద్యోగాలకుఎంపికైనారు.మరియు ప్రాచి గ్లోబల్ హాస్పిటల్ హైదరాబాద్ లో పదహారు మంది విద్యార్థులు, ప్రతిమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ఇరవైఐదుమందివిద్యార్థినులుఉద్యోగాలకుఎంపికైనట్లుతెలిపినారు.అనంతరంఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా॥ఎస్.ఎల్.కాంతారావు గారికి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, ప్రాచి గ్లోబల్ హాస్పిటల్, ప్రతిమ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపినారు.ఈ డా,,ఎస్.ఎల్.కాంతారావు,డా,,బి.సుబ్బరాజు,డా,,ఎస్ఎన్.వి.రామారావు,డా,,యం.వి.కోటిరెడ్డి,డా,,ఎ.మోహన్,డా,, ఎ.రమేష్ చంద్ర,టి.సిద్దులు,గోళ్ళ.భూపతిరావు,జి.రాజారెడ్డి,పల్లంటి.దేశప్ప,వి.కామేశ్వరరావు,మారుతి నర్సింగ్ కళాశాలవిద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్‌కు ఎస్పీ నివాళి





విధి నిర్వహణలో నిబద్ధతకు నిలువుదోరణిగా నిలిచిన కానిస్టేబుల్ గోపాల్ సింగ్ మృతి పట్ల జిల్లా పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ పరిధిలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హన్వాడ పోలీస్ స్టేషన్‌కు చెందిన గోపాల్ సింగ్ (పి.సి. 612) చికిత్స పొందుతూ 28న కన్నుమూశారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, తలకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ మలక్‌పేట్‌లోని యశోద ఆసుపత్రికి మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన ప్రాణాలు కోల్పోయారు. బుధవారం నిర్వహించిన అంత్యక్రియలకు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ హాజరై కోయిలకొండ మండలంలోని అమ్రియా నాయక్ తండలో గోపాల్ సింగ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. 2002 బ్యాచ్‌కు చెందిన గోపాల్ సింగ్ క్రమశిక్షణతో విధులు నిర్వహించిన సిబ్బందిగా గుర్తింపు పొందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె, కుమారుడు ఇంటర్ చదువుతుండగా, చిన్న కుమార్తె పదవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా గోపాల్ సింగ్ కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున లభించే ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ గోపాల్ సింగ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్, కోయిలకొండ ఎస్ఐ తిరుపాజీ పాల్గొన్నారు.

# ఇండ్ల గణన జాబితా బాధ్యతాయుతంగా చేపట్టాలి: తహసీల్దార్ కిస్త్యా నాయక్



కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియను ఎన్యూమరేటర్లు అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలని ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ కిస్త్యా నాయక్ సూచించారు. ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించడం ద్వారా గణాంకాల విశ్వసనీయత పెరుగుతుందని, ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్యూమరేటర్లకు మూడు రోజులపాటు నిర్వహించిన మూడో విడత సెన్సస్ శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. శిక్షణలో గణన విధానం, ఫారమ్‌ల భర్తీ, డిజిటల్ యాప్ వినియోగం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, హన్వాడ ఎంపిడిఓ యశోదమ్మ, మాస్టర్ ట్రైనర్లు పాండురంగ, జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్ఓ ఫౌజియా బేగం, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిస్త్యా నాయక్, ఎంపిడిఓ యశోదమ్మ, మాస్టర్ ట్రైనర్లు, ఏఎస్ఓలను గ్రామ శాఖ యూ హన్వాడ మండల అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన తహసీల్దార్‌కు పాల్గొన్న వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్ దశరథ్

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మంచిర్యాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలకులు ఆర్ దశరథ్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు ఓటర్ సర్వీస్ పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని, సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలకు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,